ప్రభాతనవ

# సింగిడి

SINGIDI
తెలుగు దినపత్రిక

ప్రతి రంగూ ఓ నిజం

బుధవారం 22 జులై 2026 | సంపుటి: 1 సంచిక: 35 పేజీలు 12 వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

## భర్తల ఉద్యోగాలు ఊడేలా
# భార్యల ఫిర్యాదులు
## సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన



- భర్తలు పనిచేసే సంస్థలకు కొందరు భార్యలు ఫిర్యాదు చేస్తున్నారన్న సుప్రీంకోర్టు
- దీని వల్ల భర్తలు ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని వ్యాఖ్య
- జీవిత భాగస్వామి జీవనోపాధిని దెబ్బతీయడం తీవ్రమైన అంశమన్న సుప్రీంకోర్టు

2



## పశ్చిమాసియా
# మళ్లీ ఉద్రిక్తం
### పూర్తిస్థాయి యుద్ధం చేస్తున్నామన్న ఇరాన్

2

# మరో టర్మ్ మాదే
## నాయకుల హక్కుగా.. ప్రజలతీర్పు

- ఒక్క సారి నమ్మిస్తే రెండో దఫా ప్రజలే నమ్ముతారనే ధీమా
- ఈ రెండు దఫాల స్ట్రాటజీకి మూడు దశాబ్దాలు
- ఐదేళ్లలో జరగంది మరో పదేళ్లిస్తే ఒరిగేదేముంటది ?


2

**చేసిన పనికి గడువు ఉంటుంది, చేయని పనికి సాకులు ఉంటాయి అనే సామెత రాజకీయాల్లో తరచూ గుర్తుకొస్తోంది. ఎన్నికలు ఐదేళ్లకోసారి జరుగుతాయి. రాజ్యాంగం ఇచ్చిన పాలనా గడువు కూడా ఐదేళ్లే. అయినప్పటికీ ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోటి వెంట ఒక మాట పదే పదే వినిపిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు ఒక పార్టీకి పదేళ్లు అవకాశం ఇస్తారు. ఈ వ్యాఖ్య ఇప్పుడు రాజకీయ చర్చకు దారితీసింది. నిజంగానే ప్రజలు ముందుగానే పదేళ్ల పాలనకు ముద్ర వేస్తున్నారా? లేక నాయకులు తమ రాజకీయ భవిష్యత్తుపై నమ్మకాన్ని ప్రజల అభిప్రాయంగా చూపిస్తున్నారా?**

**(స్పెషల్ కరస్పాండెంట్ - సింగిడి)**

**మూడు దశాబ్దాల రాజకీయ చరిత్ర...**

1994 తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, అనంతరం తెలంగాణ రాజకీయాలను పరిశీలిస్తే కొన్ని ఆసక్తికరమైన పరిణామాలు కనిపిస్తున్నాయి. 1994 – 2004 వరకు తెలుగుదేశం పార్టీ 10 సంవత్సరాలు. ఎన్.టి.రామారావుతో ప్రారంభమైన పాలన తరువాత చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కొనసాగింది. వరుసగా రెండు ఎన్నికల్లో ప్రజలు టీడీపీకి అవకాశం ఇచ్చారు. 2004 – 2014 వరకు కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాలు. వైఎస్ రాజశేఖరరెడ్డి నాయకత్వంలో ప్రారంభమైన కాంగ్రెస్ పాలన ఆయన మరణానంతరం కూడా కొనసాగి మొత్తం పదేళ్లు అధికారంలో నిలిచింది. 2014 – 2023 బీఆర్ఎస్ 10 సంవత్సరాలు. తెలంగాణ ఏర్పాటుకు తర్వాత జరిగిన తొలి రెండు ఎన్నికల్లో కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్‌కు ప్రజలు వరుసగా అధికారం అప్పగించారు. పదేళ్ల తర్వాతే అధికార మార్పు జరిగింది.



2023 నుంచి ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగుతుంది. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఇదే సమయంలో తెలంగాణలో ప్రజలు పదేళ్లు అవకాశం ఇస్తారు అనే వ్యాఖ్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో ప్రస్తావించడం రాజకీయంగా ఆసక్తికర చర్చకు దారితీస్తోంది.

### ఐదేళ్లు ఎందుకు సరిపోవడం లేదు..?

*రాజ్యాంగం ఐదేళ్ల పాలనకు అవకాశం ఇచ్చింది. అంటే ఆ కాలంలో ప్రభుత్వం తన హామీలను అమలు చేసి ప్రజల ముందుకు నివేదికతో రావాలన్నదే ప్రజాస్వామ్య స్ఫూర్తి. అలాంటప్పుడు అధికారంలోకి వచ్చిన కొద్ది కాలానికే "మాకు పదేళ్లు కావాలి" అనే సందేశం ఇవ్వడం వెనుక రాజకీయ ఉద్దేశం ఏమిటి? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.*

**గతాన్ని మరిచిపోతున్నారా..?**

ఇదే వాదనను గతంలో బీఆర్ఎస్ కూడా వినిపించింది. పదేళ్లు పాలించినప్పటికీ అనేక హామీలు పూర్తికాలేదని విమర్శలు ఎదుర్కొంది. ఉద్యోగాల భర్తీ, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, సాగునీటి ప్రాజెక్టులు, ఇతర సంక్షేమ కార్యక్రమాల అమలుపై అప్పట్లో ప్రతిపక్షాలు తీవ్రంగా ప్రశ్నించాయి. చివరికి ప్రజలు అధికారాన్ని మార్చారు. అంటే.. పదేళ్లు అవకాశం దక్కిందంటే ప్రజలు శాశ్వత ఆమోదం ఇచ్చినట్టా? లేక పనితీరును అంచనా వేసిన తర్వాతే మరోసారి అవకాశం ఇచ్చారా? అనే అంశం కూడా గుర్తుంచుకోవాల్సిందే.



## పనుల్లో అలసత్వం
# సహించను
## ప్రతి నెలా తనిఖీ చేస్తా

- నెలలో ఒకరోజు సైట్‌లోనే బస చేస్తా : సీఎం రేవంత్‌రెడ్డి
- కొడంగల్ నియోజకవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన
- హకీంపేటలో నిర్మిస్తున్న ఎడ్యుకేషన్ హబ్‌ను పరిశీలించిన సీఎం

హకీంపేటలోని ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణ పనుల్లో జాప్యాన్ని ఎట్టి పరిస్థితిలో సహించబోనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా సొంత నియోజకవర్గం కొడంగల్ చేరుకున్న ముఖ్యమంత్రి, దుద్యాల మండలం హకీంపేటలో అభివృద్ధి పనులను పరిశీలించారు. 248 ఎకరాల్లో చేపడుతున్న మెడికల్ కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, ఇంజినీరింగ్ కళాశాల, వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణాల పురోగతిపై ఆరా తీశారు.

**- హైదరాబాద్, జులై 21 (సింగిడి)**

2

**యువత భవిష్యత్ కోసం**
## రాహుల్ పోరాటం
**సీఎం రేవంత్‌రెడ్డి**

యువత భవిష్యత్ కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఢిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జీకి బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రధాని నివాసం వద్ద ధర్నా చేపట్టారు.

# ఎల్‌నినోపై ప్రభుత్వం అప్రమత్తం
## ప్రత్యామ్నాయ ప్రయత్నాల్లో ఉన్నాం

2




- వర్షాభావాన్ని ఎదుర్కొనేందుకు సమిష్టిగా కృషి
- కంటింజెన్సీ ప్రణాళికలను అమలు చేయాలి
- హన్మకొండ కలెక్టరేట్‌లో సమీక్షించిన పొంగులేటి

రాష్ట్రంలో ఎల్‌నీనో ప్రభావంతో సాధారణం కంటే వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర రవాణా / బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఎల్‌నీనో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, కంటింజెన్సీ ప్రణాళికల అమలుపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎల్‌నీనో పరిస్థితుల నేపథ్యంలో వర్షాభావ ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, కంటింజెన్సీ ప్రణాళికలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**హన్మకొండ,జులై 21 (సింగిడి)**

## దేవాదుల పంపులు ఇక
# 24 గంటలు పనిచేస్తాయి
## 9 పంపింగ్ యూనిట్లు పూర్తి సామర్థ్యంతో ప్రారంభం

- కాళేశ్వరం కాంట్రాక్టర్ల నుంచి బీఆర్ఎస్‌కు రూ.1,400 కోట్లు
- కవిత ఆరోపణలకు హరీశ్ రావు సమాధానం చెప్పాలి
- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

### ప్రజలకు నీటి భద్రతే ప్రభుత్వ లక్ష్యం... రాజకీయాలు కాదు

*దేవాదుల ఎత్తిపోతల పథకం కింద ఈ రాత్రి నుంచే 9 పంపింగ్ యూనిట్లు 24 గంటల పాటు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తాయని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సచివాలయంలో తనను కలిసిన మీడియాతో ఆయన చిట్-చాట్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల దేవాదుల ప్రాజెక్టుపై మంత్రుల బృందం నిర్వహించిన సమీక్షలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పారు. గోదావరి నుంచి వీలైనంత ఎక్కువ నీటిని ఎత్తిపోసి, దేవాదుల పరిధిలోని 9 జిల్లాలకు చెందిన 22 రిజర్వాయర్లను నింపడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని అధికారులు పంపులను గరిష్ట సామర్థ్యంతో నడపాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని చెప్పారు.*

**- హైదరాబాద్, జులై 21 (సింగిడి)**



2




## రాజకీయ
# నాటకాలు వద్దు

2

- కాంగ్రెస్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం
- ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ నిరసనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం
- పార్లమెంటులో చర్చించకుండా రాజకీయం చేస్తున్నారని మండిపాటు
- వరుస ఎన్నికల్లో ఓడినా కాంగ్రెస్ తీరు మారడం లేదని వ్యాఖ్య



## కాక్రోచ్ పార్టీ ర్యాలీకి
# కేటీఆర్ మద్దతు

- సమాధానం చెప్పాల్సింది లాఠీలతో కాదు
- విద్యార్థులపై పోలీసు చర్యలను ఖండించిన కేటీఆర్
- ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కు ఉందని వ్యాఖ్య
- విభేదాల గొంతు నొక్కే ప్రయత్నం ఆపాలంటూ కేంద్రానికి చురకలు
- విద్యార్థులకు సంఘీభావం ప్రకటించిన బీఆర్ఎస్ నేత
- ఈ ప్రతిఘటనను పది నెలల క్రితమే ఊహించినట్లు వెల్లడి

2

నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతున్న వేళ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

**- హైదరాబాద్, జులై 21 (సింగిడి)**

## ప్రధాని మోదీ నివాసం వద్ద
# హైడ్రామా..

**ఢిల్లీలో కొనసాగుతున్న రాజకీయ ఉద్రిక్తత**

## రాహుల్ గాంధీ, ప్రియాంకలను అదుపులోకి తీసుకున్న పోలీసులు



- నీట్ వివాదం, విద్యార్థులపై లాఠీచార్జి అంశాలపై మోదీ నివాసం వద్ద కాంగ్రెస్ నిరసన
- రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- విద్యాశాఖ మంత్రి రాజీనామాకు పట్టుబట్టడంతో విఫలమైన చర్చలు
- అమిత్ షా ప్రకటన చేయాలని కాంగ్రెస్ డిమాండ్

నీట్ పరీక్షల వివాదం, విద్యార్థులపై లాఠీచార్జి అంశాలు దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర రాజకీయ ఉద్రిక్తతకు దారితీశాయి. ప్రధాని నరేంద్ర మోదీ నివాసాన్ని ముట్టడించేందుకు యత్నించిన కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలను ఢిల్లీ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వారితో పాటు పలువురు సీనియర్ నేతలు, ఎంపీలను కూడా నిర్బంధంలోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనతో లోక్ కళ్యాణ్ మార్గ్ వద్ద తీవ్ర హైడ్రామా చోటుచేసుకుంది. **- న్యూఢిల్లీ, జూన్ 21 (సింగిడి)**

2

## విద్యార్థులను
# రెచ్చగొట్టొద్దు
**నిందితులపై కఠిన చర్యలు తప్పవని మోదీ హెచ్చరిక**

## సిజెపి ఆందోళన వెనక
# కుట్ర కోణం
## ప్రాణాలకు తెగించి రావాలని సందేశాలు

- ప్రాణత్యాగాలు చేసిన వారిని గుర్తుంచుకుంటాం
- సీక్రెట్ యాప్‌తో పరస్పరం సందేశాలు చేరవేత
- సంసద్ యాత్రపై కూపీ లాగుతున్న పోలీసులు




## హైకోర్టును ఆశ్రయించిన
# ట్రైనీ ఐపీఎస్

- మహిళా అధికారిణిపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆయనపై ఆరోపణలు
- ఆరోపణలను ఖండించిన ఉదయ్ కృష్ణారెడ్డి
- తమ మధ్య సమ్మతంతోనే సంబంధం ఉందని వాదన
- నేడు హైకోర్టులో ఉదయ్ కృష్ణారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ

2

## ఎన్యూమరేషన్ ఫామ్‌ల కోసం
# ఆధార్ తప్పనిసరి కాదు




- ఓటర్ల జాబితా సవరణ: ఆధార్‌పై తెలంగాణ సీఈవో కీలక ప్రకటన
- ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పాల్గొనాలని ప్రజలకు విజ్ఞప్తి
- ఇతర గుర్తింపు పత్రాలతో నమోదు చేసుకునేందుకు అవకాశం

2